క్లుప్తంగా

పారదర్శక పాలన చేస్తున్న సీఎం జగన్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మార్టూరు: వైఎస్సార్ సీపీ పార్టీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ గెలుపు కోసం మార్టూరు మండల నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక మద్ది సీతాదేవి కాలనీ, నాగరాజుపల్లి రోడ్డు తదితర ప్రాంతాల్లో నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు మరో ఐదు సంవత్సరాలు పాటు పారదర్శకంగా అందాలంటే వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో మార్టూరు మండల వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పొలం దగ్ధం

అద్దంకి: ప్రమాదవశాత్తు మొక్కజొన్న తోట దగ్ధమైన ఘటన మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో మంగళవారం జరిగింది. ఫైర్ అధికారులు అందించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన బీ నవీన్ 1.5 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. ప్రమాదశాత్తు నిప్పంటుకోవడంతో ఫైర్ అధికారులకు ఫోన్ చేయడంతో వారు వచ్చి మంటలు ఆర్పారు. అయితే అప్పటికే రూ.30 వేల పంట నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

టీడీపీ నాయకుడి ఇంట్లో నగదు స్వాధీనం

మేదరమెట్ల: ఎలాంటి పత్రాలు చూపకుండా నగదు నిల్వ ఉంచుకున్న టీడీపీ నాయకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మేదరమెట్ల ఎస్ఐ చంద్రశేఖర్ వివరాల మేరకు.. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బోయపాటి శివశంకర్ ఇంట్లో నగదు ఉందన్న సమాచారం రావడంతో డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఫ్లయింగ్ స్క్వాడ్‌తో వచ్చి సోమవారం అర్ధరాత్రి సోదాలు చేశారు. ఈ సోదాల్లో రూ.3.44 లక్షల నగదు దొరకగా దానికి సంబంధించిన ఎలాంటి పత్రాలు చూపలేదు. దీంతో నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మేదరమెట్ల ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

సాదాసీదాగా మండల సమావేశం

బల్లికురవ: బల్లికురవ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎన్నికల కోడ్‌తో ఎలాంటి చర్చలు, సమీక్షలు లేకుండానే సాదాసీదాగానే ముగించారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన కో ఆప్షన్ సభ్యులు శ్రీనువలి, సభ్యులు హాజరవగా కోరంతో ఎంపీడీవో హనుమారెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల తదుపరి జరిగే సమావేశంలో అన్ని శాఖలపై సమీక్షిస్తామని ఎంపీడీవో వివరించారు.

జగనన్న పారదర్శక పాలనకు పట్టం కట్టండి



కేవీ పాలెంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి



ప్రచారంలో భారీగా పాల్గొన్న ప్రజలు

- భయంతోనే జగనన్నపై కూటమి రాళ్ల దాడి
- కేవీ పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి
- ప్రచారంలో బ్రహ్మరథం పట్టిన గ్రామస్తులు

బల్లికురవ: పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకు రెండోసారి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతోనే కూటమి అవాకులు చవాకులతో విజయవాడలో మేమంతా సిద్ధం యాత్రలో జగనన్నపై రాయితో దాడి చేయించారన్నారు. భగవంతుడు, ప్రజలు ఆశీస్సులు మెండుగా ఉండటం వల్లే ఆయన వెంటనే కోరుకుని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. 59 నెలలుగా సంక్షేమ పాలనతో నంబర్ వన్ సీఎంగా గుర్తింపు పొందటం వల్లే సిద్ధం సభలు, మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా పోటెత్తున్నామన్నారు. తాము ఈ ప్రాంతానికి కొత్త అయిన జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలనతో ప్రజలు గ్రామగ్రామాన కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తూ బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

అందరికీ అందుబాటుతో ఉంటా..

మే 13న జరిగే ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు, అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్‌నొక్కి ఓటుతో ఆశీర్వదించాలన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా అద్దంకిలోనే ప్రజలకు అందుబాటుతో అండగా ఉంటానని ప్రకటించారు. అద్దంకిని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలుపుతానని ప్రకటించారు. గ్రామాల వారీగా నేతలు, కార్యకర్తలు 25 రోజులు కష్టించి పనిచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు కూటమి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్ని రద్దవుతాయని హనిమిరెడ్డి ప్రజలకు వివరించారు. రోజురోజుకూ ప్రతిపక్షాలు లేనిపోని మాటలతో అబద్ధాలతో మీముందుకు వస్తారని చెప్పారు. వారి మాటలు విని మోసపోవద్దని ఆయన కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చింతల అంజలీ శ్రీనివాస్, వల్లాపల్లి, కెవీ పాలెం సొసైటీల అధ్యక్షుడు మంచ్యాల శ్రీనివాసరెడ్డి, దర్శి రామకృష్ణయ్య, స్థానిక నేతలు పూరేటి వెంకటనారాయణ, యర్రా శాయి, బొబ్బాల శివన్నారాయణ, దర్శి శ్రీరామమూర్తి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పాలన బుక్‌లెట్ అందజేస్తున్న హనిమిరెడ్డి

కావాలనే సీఎం జగన్‌పై కూటమి దాడి



టీడీపీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

- టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన 80 కుటుంబాలు
- పార్టీలోకి ఆహ్వానించిన చీరాల అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్

వేటపాలెం: సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల్లోవస్తున్న స్పందన చూసి మహాకూటమి నాయకులకు కుళ్లు పుట్టిందని.. అందుకే ఓర్వలేక సీఎం జగన్‌పై రాళ్ల దాడి చేశారని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం రాత్రి వేటపాలెం సర్వోదయకాలనీలో తెలుగుదేశం పార్టీకి చెందిన 80 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరందరికీ కరణం వెంకటేష్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల పేరుతో లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు అందజేసి వారి సంక్షేమానికి కృషిచేశారన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని అమలు చేయని పథకాలను మన రాష్ట్రంలో అమలు చేసిన ఏకైక సీఎం ఒక్క జగనన్నే అని పేర్కొన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ దేశంలో ఒక సంచలనం అని తెలిపారు. వీరందరినీ చూసిన ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్ల సేవలను ఆపేలా చేశారన్నారు. జగనన్న మళ్లీ వస్తే వలంటీర్ వ్యవస్థను పునరుద్ధరిస్తారన్నారు. అవ్వాతాతల ఉసురు ప్రతిపక్షాలకు తగులుతాయని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో చీరాలలో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా నందిగం సురేష్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఆయనవెంట మాజీ ఎంపీ చిమటా సాంబు ఉన్నారు. పార్టీ లో చేరిన వారిలో మాజీ కర్పూరపు రమాదేవి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. సాయి. బి వెంకటేష్‌బాబు, జీ వెంకటేష్, జీ శివయ్య, కేజయకుమార్, వై సాయి, రావూరి బాలాజీ, రామ్కుమార్, వేణు, ప్రత్తి ముత్తు, వల్లంపట్ల మురళి, చుండూరి రమణ, రావూరి బాలాజీ,జమ్ముల సాయి, గంధం వెంకటేష్, నల్లూరి వంశీ, బలగాని వెంకటేష్, గొరబత్తిన శివయ్య, కావూరి గోపి, కర్పూరపు విజయ్, మన్నెంపూడి సతీష్, వక్క శ్రీకాంత్, వక్క సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జేసీఎస్ మండల ఇంచార్జి లేళ్ల శ్రీధర్, చల్లా జనార్ధనరావు, కట్టా గంగయ్య, బూసం శ్రీనివాసరావు, కర్ణ లక్ష్మరావు, కర్పూరపు రమాదేవి, అందె క్రిష్ణ, జార్జి శ్యామేలు, మహిళలు పాల్గొన్నారు.



భారీగా హాజరైన మహిళలు, ప్రజలు

పేదలను ఆదుకున్న ప్రభుత్వమిది

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి మీ ముందుంచాం..
- మరోసారి అవకాశమిచ్చి ఆశీర్వదించండి
- 17 వార్డులో ఎన్నికల ప్రచారం చేసిన వెంకటేష్ సతీమణి కరణం గీత, సోదరి సుధారాణి



కరపత్రాలు అందించి ఓటు అభ్యర్థిస్తున్న కరణం గీత, సుధారాణి

చీరాల: సీఎం జగన్ మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాలను ఆదుకొని వారి సంక్షేమానికి కృషిచేశారని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం కుమార్తె సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం వెంకటేష్‌కు మద్దతుగా వారు పట్టణంలోని 17వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతివార్డు, కాలనీ, గ్రామ పంచాయతీలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించి అభివృద్ధిలో కరణం మార్క్ చూపించామన్నారు. తనమామ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, తన భర్త కరణం వెంకటేష్‌లు ఎప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమం, ప్రశాంతత కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేశారన్నారు. ప్రజలు, ఓటర్లు మరోసారి అవకాశమిచ్చి వెంకటేష్‌ను గెలిపించాలని కోరారు. ప్రతీ ఓటరును ఆప్యాయంగా పలుకరిస్తూ జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. గడిచిన ఐదేళ్లలో చీరాలలో ఎలాంటి వివాదాలు లేకుండా అందరిని సమానంగా చూడటంతో పాటుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికి అందించిన జగనన్నను గిఫ్ట్‌గా చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. నియోజకవర్గ ప్రజలు ఆలోచించుకుని అభివృద్ధి చేసి చూపించే కరణం కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని, ఎమ్మెల్యేగా వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను, సీఎంగా జగనన్నను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ వైష్ణవి, కో ఆప్షన్ సభ్యులు నాగజ్యోతి, ఫాతిమా, 10 వార్డు కౌన్సిలర్ క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, మల్లెల లలిత, చీరాల రూరల్ అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, లీలాధర్, సురేష్, రాఘవ, బద్రి, సంతోష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వెంకటేష్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న దివ్యాంగులతో కరణం గీత, సుధారాణి

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ



అధికారులు, రాజకీయ నాయకులతో సమావేశమైన ఆర్వో రవీందర్



చీరాలలో రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: ఈనెల 18 నుంచి 25 వరకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్నందున రాజకీయ పార్టీలు విధిగా ఎన్నికల సంఘం నిబంధనలు విధిగా పాటించాలని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్వో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను ఈనెల 18 గురువారం విడుదల చేస్తామని, ఆరోజు నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు తమ నామినేషన్లను ఈనెల 18 నుంచి 25లోగా తగిన ధృవీకరణ పత్రాలతో సమర్పించాలన్నారు. 26వ తేదీ పరిశీలన, 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు వరకు విత్‌డ్రా ఉంటాయన్నారు. అనంతరం రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం అందించిన బుక్‌లెట్లు పంపిణీ చేశారు. సమావేశంలో ఏఈఆర్వోలు కె.నాసరయ్య, పి.కృష్ణకాంత్, కె.చక్రవర్తి, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు కోండ్రు బాబ్జి, సీపీఎం, బీఎస్పీ, జనసేన, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 18వ తేది నుంచి ప్రారంభం కానున్నట్లు పర్చూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జి.రవీందర్ తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఆర్వో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఆర్వోలు సుబ్బయ్య, ఫణీంద్ర, నాగరాజు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే వలంటీర్ల మద్దతు



అనమనమూరు వలంటీర్లతో అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి



రాజీనామా లేఖను సెక్రటరీకి అందజేస్తున్న దుద్దుకూరు వలంటీర్లు



రాజీనామా చేసిన చక్రాయపాలెం వలంటీర్లు

మేదరమెట్ల: రాజీనామాలు చేసిన ప్రతి వలంటీరు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే తమ మద్దతు అని అంటున్నారు. కొరిశపాడు మండలంలోని అనమనమూరు గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని కలసి తమ మద్దతు తెలిపారు. వీరి వెంట గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, మండల నాయకులు ఉన్నారు.

కోనంకిలో 16 మంది రాజీనామా..

మార్టూరు: గ్రామీణ ప్రాంత ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందిస్తున్న గ్రామ వలంటీర్ల వ్యవస్థను చంద్రబాబు విమర్శలకు గురి చేస్తున్న నేపథ్యంలో మండలంలోని కోనంకి గ్రామానికి చెందిన 16 మంది గ్రామ వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. బొబ్బేపల్లి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి అనిల్ చౌదరి ఆధ్వర్యంలో వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో జి నితిన్‌కు అందజేశారు.

యద్దనపూడి: ఎన్నికల కమిషన్ వలంటీర్ల సేవలను నిలిపివేయటాన్ని నిరసిస్తూ వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామ చేస్తున్నారు. మండలంలోని యనమదల పంచాయతీ పరిధిలోని యనమదల, చింతపల్లిపాడు గ్రామాలకు చెందిన 18 మంది వలంటీర్లు మంగళవారం ఎంపీడీఓ శివసుబ్రమణ్యంకు తమ రాజీనామ పత్రాలను అందజేశారు. ఇక నుంచి వైఎస్సార్ సీపీ గెలుపునకు తమవంతు కృషి చేస్తామన్నారు. వీరి వెంట సర్పంచ్ రాయి పృథ్వీరాజ్, సచివాలయ కన్వీనర్ మారెళ్ల శ్రీధర్, చింతపల్లిపాడు వైఎస్సార్ సీపీ నాయకుడు జంపాని కోటేశ్వరావు తదితరులు ఉన్నారు.

అద్దంకి రూరల్: మండలంలోని చక్రాయపాలెం గ్రామంలోని ఆరుగురు వలంటీర్లు మంగళవారం గ్రామ సర్పంచ్ గోగుల మూడి నగేష్ ఆధ్వర్యంలో తన ఉద్యోగాలకు రాజీనామాలు చేసి ఎంపీడీవో సత్యనారాయణకు అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు పానెం శ్రీనివాసరెడ్డిని కలిసి అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డికి సంఘీభావం తెలియజేశారు.

ఇంకొల్లు (చినగంజాం): దుద్దుకూరు గ్రామ సచివాలయానికి చెందిన ఆరుగురు వలంటీర్లు రాజీనామా పత్రాలను సచివాలయ సెక్రటరీలు అందజేసి తమ రాజీనామాలు తక్షణమే ఆమోదం తెలిపాల్సిందిగా వారు కోరినట్లు తెలిపారు.



మార్టూరులో ఎంపీడీవోకు రాజీనామాలను అందజేస్తున్న వలంటీర్లు



యద్దనపూడిలో ఎంపీడీవోకు రాజీనామాలను అందజేస్తున్న వలంటీర్లు

నేడు ఉప్పుటూరులో సీతారాముల కల్యాణం

పర్చూరు (చినగంజాం): ఉప్పుటూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన కోనేటి ఆంజనేయస్వామి దేవస్థానంలో సీతారాముల కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కాల్వ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణ క్రతువును ప్రముఖ పండితులు కారంచేటి పిచ్చియ్యశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈకల్యాణంలో అందరూ పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకోవాలని కోరారు.

సైన్స్ ప్రయోగశాల ప్రారంభం



సైన్స్ పరికరాలతో దాతలు, ఉపాధ్యాయులు

వేటపాలెం: మండలం పరిధిలోని అక్కాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో బోధనోపకరణాలు సైన్స్ ప్రయోగశాల పరికరాలను ఎన్ఆర్ఐ గోరంట్ల వాసుబాబు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భవనం బద్రిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఆర్ఐ వాసుబాబు రూ. 30 వేల విలువగా బోధనా సామగ్రి, సైన్స్ ప్రయోగశాల పరికరాలను అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సుబ్బయ్య, సుబ్బారావు, బి శివప్రసాద్, బత్తుల బ్రహ్మరెడ్డి, ఎస్ యలమందారెడ్డి, ఈదర రాజశేఖర్ పాల్గొన్నారు.

422 మందికి వైద్య పరీక్షలు



రోగులకు పరీక్షించి సూచనలిస్తున్న వైద్యాధికారులు

బల్లికురవ: వడగాల్పుల ఉధృతి రోజురోజుకు పెరుగుతుందని వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతేనే బయటకు రావాలని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు షేక్ రమీజ్ అహమ్మద్, పీ. రవితేజ, సూచించారు. మంగళవారం పెదఅంబడపూడి గ్రామంలో ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 422 మందికి పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. వీరిలో ముగ్గురికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వైద్యశాలకు రిఫర్ చేశారు. గ్రామాల్లో అమ్మే శీతలపానీయాలు తాగవద్దని వీటిల్లో రసాయనాలు, రుచికోసం పొడర్లు ఎక్కువగా కలుపటం వల్ల అనారోగ్యం బారిన పడొద్దని సూచించారు. వడదెబ్బకు గురైతే సబ్ సెంటర్లు, హెచ్‌సీలో ఓఆర్ఎ ప్యాకెట్ అందుబాటులో ఉంచామని అస్వస్థతకు గురైతే తక్షణమే పీహెచ్‌సీ లో చికిత్స చేయించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో వైద్యసిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చినగంజాం: వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు కొత్తపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బాబురావు తెలిపారు. మంగళవారం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం అందరికి ఉపయోగకరంగా ఉండాలన్న ఉద్దేశంతో ఏఆర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆసోది బ్రహ్మనందరెడ్డి, మాజీ సర్పంచ్ కోటా రామకృష్ణారెడ్డి, వీఆర్వో రాధిక తదితరులు ఉన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న కార్యదర్శి బాబూరావు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

చీరాల టౌన్: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి.. గతంలో జరిగిన విధంగా గొడవలు, ఘర్షణలు లేకుండా ప్రజలందరు సహకరించాలని రూరల్ ఎస్ఐ శివకుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని సమస్యాత్మక గ్రామ పంచాయితీ వాడరేవు తీరప్రాంత గ్రామ పంచాయితీ ప్రధాన కాలనీలు, శివారు కాలనీల్లో ప్రత్యేక బీఎస్ఎఫ్ పోలీసు బలగాలు, సివిల్ పోలీసులతో కవాతు నిర్వహించారు. గత ఎన్నికల సమయంలో ఘర్షణల నేపధ్యంలో గ్రామంలో పంట పొలాలు, కాలనీలు, ప్రధాన రహదారుల్లో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలానే వాడరేవు గ్రామానికి వచ్చే వాహనాలను తనిఖీలు చేశారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ పోలీసులు, సివిల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.